ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -13 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 8 మే 2026

# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్..
## ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

- లిఖితపూర్వకంగా బలం చూపించాకే ప్రమాణ స్వీకారం
- 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రండి
- అప్పటి వరకు వేరే ఎవరికీ అవకాశం ఇవ్వను
- విజయ్‌ను మళ్లీ తిప్పి పంపిన తమిళనాడు గవర్నర్ ఆర్లేకర్



# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం






- అభివృద్ధి లేకుంటే సంక్షేమం లేదు
- రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ చాలా ముఖ్యం
- వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పు
- రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం
- కలెక్టర్ల సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

**అమరావతి, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** అభివృద్ధి లేకుంటే సంపద లేదని.. సంపద లేకుంటే సంక్షేమం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మనం అందించే సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. అధికారులు సమష్టిగా పనిచేసి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ప్రజాసమస్యలను వందశాతం పరిష్కరించాలని మార్గనిర్దేశర చేశారు. వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పుగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన స్కీముల నుంచి రూ. 10వేల కోట్లు డైవర్ట్ చేశారని ధ్వజమెత్తారు. దీంతో వారు డబ్బులు ఇవ్వలేదని మిగతా2లో...



# కౌశిక్ రెడ్డి కారుపై దాడి

బిజెపి కార్యకర్తల గుండాల్లో దాడులు చేయడమేంటి..?

మండిపడ్డ కెటిఆర్ ,హరీష్ రావు

## ఏపీకి ఎవరు వస్తున్నారో
# తెలుసా..?
### - లోకేశ్ ఆసక్తికర పోస్ట్



**అమరావతి, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బు÷-లలెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి మిగతా2లో...

## ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)..
# డేటా కోసం వైసీపీ డిమాండ్

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ముందు డిజిటల్ డేటా ఇవ్వాలని వైసీపీ డిమాండ్
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి
- ఓటర్ల అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలపై తీవ్ర ఆందోళన వ్యక్తం
- పారదర్శకత కోసం గుర్తింపు పొందిన పార్టీలకు జాబితా అందించాలని విజ్ఞప్తి

**మే 07,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ ప్రక్రియకు ఉపయోగించే ఓటరు జాబితాను సెర్చ్ చేయగలిగే డిజిటల్ ఫార్మాట్‌లో తమకు అందించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)ను కోరారు.

ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలంటే, ఓటరు జాబితా పూర్తి వివరాలు రాజకీయమిగతా2లో...

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
YSR CONGRESS PARTY

## దూసుకొస్తున్న ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు
# వర్షసూచన..!



**అమరావతి మే 07,(రిపబ్లిక్ న్యూస్)::** భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పులవల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది. ఇక తెలంగాణ విషయానికి వస్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

## నిజాయితీ, సేవాభావంతో
# పనిచేయండి

భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి

ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి పిలుపు




**హైదరాబాద్, మే 07,(రిపబ్లిక్ న్యూస్)::** ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని మిగతా2లో...

## పదేళ్ల బిఆర్ఎస్ కన్నా
# రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్గానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**హనుమకొండ, మే 07,(రిపబ్లిక్ న్యూస్)::** బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు



2లో

# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. రూ.1,30000 వేల కోట్లు అప్పులు చెల్లించకుండా ఉంచేశారని మండిపడ్డారు. ఏపీని పునఃనిర్మిస్తామని తాను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ అనేది చాలా ముఖ్యమని చెప్పుకొచ్చారు. అందరి సహకారంతో రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిందని.. ఇది సమష్టి విజయమని ఉద్ఘాటించారు. ఈ అవార్డు తనకు బాధ్యతతో కూడినది అని.. నిజానికి ఇలాంటి అవార్డులు పాజిటివ్ మూడ్ క్రియేట్ చేస్తాయని వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతోనే తనకు ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారని? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు పనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను ఏపీకి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. గ్రీన్‌ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు రూ.23లక్షల కోట్ల ఎంవోయూలు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే జరిగిన ఎంవోయూల ద్వారా 24లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దేశంలోని అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. వారానికో కంపెనీ తీసుకొస్తున్నామని.. రోజుకో శంకుస్థాపన చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు రెండు జిల్లాల నుంచి కొత్తగా కలెక్టర్‌లు వచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మ్యాండేట్ నిన్న కూడా చూశామని... సరిగా పనిచేయకపోతే ప్రజలు ఆదరించరని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఈ సమావేశానికి రాలేకపోయారని... తాము ఇద్దరం కలిసి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సి ఉంటుందని చెప్పారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు ఏపీలో ఏమాత్రం అభివృద్ధి లేకపోయినా ఇప్పుడు చాలా వరకూ ట్రాక్‌లో పెట్టగలిగామని అన్నారు. ఆర్థిక అసమానతలు పరిష్కరించి జీవన ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల కలయికే కూటమి ప్రభుత్వమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో డెలివరీ లీకేజీలు ఎక్కువగా ఉండేవని... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయని వివరించారు. జగన్ హయాంలో ఏపీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రోడ్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పుకొ చ్చారు. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కలెక్టర్ రిపోర్టు పంపేవారని.. అయితే వారు ఇప్పుడు పంపక్కరలేదని... తామే పంపిస్తామని అన్నారు. ప్రజా సమస్యలు అన్నింటిని పాజిటివ్‌గా పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవస్థను మ్యానేజ్ చేయడానికి కాదని.. దాన్ని మార్చడానికి ఈ ప్రభుత్వం ఉందని తెలిపారు. డబ్బు లేదనేది నిజం కాదని... డబ్బును సృష్టించి పనులు చేయించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సదస్సులో మంత్రులు, సిఎస్ , డిజిపి తదితరు అధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్.. ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

**చెన్నై, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** తమిళనాడు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ఆవిర్భవించినప్పటికీ అధికారం మాత్రం ఇంకా అందని ద్రాక్షలాగే మిగిలిపోయింది. రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ గురువారం వరుసగా రెండో రోజు కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న టీవీకే అధినేత విజయ్ ప్రతిపాదనను తిరస్కరించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్ గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను మళ్లీ కలిశారు. అయితే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు పొందిన తర్వాతే తిరిగి రావాలని గవర్నర్ ఆయనను కోరారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి. టీవీకేకు ఇంకా అవసరమైన సంఖ్యాబలం తక్కువగా ఉందని, ప్రమాణ స్వీకార ప్రక్రియ జరగడానికి ముందు 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రావాలని గవర్నర్ విజయ్‌కు చెప్పినట్లు

ఆ వర్గాలు తెలిపాయి.దయచేసి 118 సంతకాలతో రండి. టీవీకేకు మెజారిటీ ఉందని నిరూపించండి. అప్పుడు ప్రమాణ స్వీకారం జరుగుతుంది అని గవర్నర్ విజయ్‌తో చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థిరంగా ఉండి, కూలిపోకుండా ఉండేందుకే గవర్నర్ లిఖితపూర్వక మద్దతుపై పట్టుబట్టారని ఆ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏ ఇతర పార్టీని ఆహ్వానించబోమని గవర్నర్ విజయ్‌కు హామీ ఇచ్చారని కూడా తెలిపాయి. తమ సంఖ్యా బలానికి మద్దతుగా సంతకాలతో తిరిగి రావాలని టీవీకేను గవర్నర్ కోరారు. ఆ తర్వాత విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారు. ఏఐఏడీఎంకే నాయకుడు ఎడప్పాడి కే పళనిస్వామి గవర్నర్‌తో ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి.ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 9న ముగియనున్నందున కొత్త ప్రభుత్వంపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ అర్లేకర్‌కు మరి కొన్ని రోజుల వ్యవధి ఉంది. ముందు రోజు కూడా విజయ్ 112 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్‌ను కలిశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ నుంచి విజయ్ మద్దతు పొందినప్పటికీ విజయ్ తనకు పార్టీ అండ ఉందని గవర్నర్‌కు మౌఖికంగా తెలియచేసి సంఖ్యాబలాన్ని మరింత పెంచుకోవడానికి మరికొంత సమయం కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సంఖ్య సరిపోదని విజయ్‌కు తెలియచేసిన గవర్నర్ 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో తిరిగి రావాలని కోరినట్లు తెలిసింది. దీంతో మళ్లీ కొత్త యత్నాలకు ఇది నాంది పలుకుతున్నది. **విజయ్‌కు అవకాశం ఇవ్వండి** విడుతలై చిరుతైరల్ కచ్చి(వీసీకే) అధినేత తొల్ తిరుమవళవన్ గురువారం గవర్నర్ అర్లేకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్‌ను ఆహ్వానించి సభలో తన మెజారిటీని నిరూపించుకోవ డానికి అవకాశం కల్పించాలని కోరారు. తమిళనాడు రాజకీయాల్లోకి బీజేపీ చొరబడి గందరగోళాన్ని సృష్టిస్తున్నదని స్థానిక మీడియాతో మాట్లాడుతూ తిరుమవళవన్ ఆరోపించారు. ఏకైక అతిపెద్ద పార్టీ నాయకుడిగా ఉన్న విజయ్‌ను పదవీ బాధ్యతలు చేపట్టేందుకు, ఆ తర్వాత అసెంబ్లీలో మెజారిటీని నిరూపించుకునేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఇప్పుడు బీజేపీ లేదా అమిత్ షా, మోదీ తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. టీవీకేని ఏకైక అతిపెద్ద పార్టీగా ప్రజలు ఎంచుకున్నారు.అందువల్ల ఆయనను పదవీ బాధ్యతలు చేపట్టడానికి అనుమతించాలి. రాజ్యాంగం కూడా అదే నిర్దేశిస్తున్నది అని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించిన ఎంఎన్ఎం నేత కమల్ హాసన్ ఇది తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరవపర్చడం, అవమానపర్చడమేనని అన్నారు. డీఎంకే నేత ఏ శరవణన్ కూడా విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఎన్నికల ముందు ఎలాంటి పొత్తులు పెట్టుకోకుండా అతి పెద్ద పార్టీగా నిలిచిన టీవీకేను ఆహ్వానించడం సముచితమని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

(మొదటి పేజీ తరువాయి)

రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకా రాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించు కుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమాన పరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమా ఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణ మాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబం ధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

# గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడి

## బిజెపి కార్యకర్తల గుండాల్లో దాడులు చేయడమేంటి..?

## మండిపడ్డ కెటిఆర్ ,హరీష్ రావులు

**హైదరాబాద్, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. 'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల



మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అనుచరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు.కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్య కర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విశాఖ బీచ్‌రోడ్‌లో అల్లూరి స్ఫూర్తి యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర ఆయన జీవితం, పోరాటం సంబంధిత ప్రాంతాల మీదుగా సాగింది. బ్రిటిష్ వారు అల్లూరి సీతారామరాజును బంధించిన మంప గ్రామం మీదుగా, ఆయనను కిరాతకంగా కాల్చి చంపిన రాజేంద్రపాలెం ప్రాంతాన్ని బీజేపీ నేతలు సందర్శించనున్నారు. అక్కడ నుంచి అల్లూరిని ఆంగ్లేయులు సమాధి చేసిన కె.డి.పేట చేరుకొని ఘన నివాళులు అర్పించనున్నారు.

# ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

# నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

'ఫూరెస్ట్ ఆఫ్ ది పూర్' కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు.దర్పవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

**అమరావతి,మే 07,( రిపబ్లిక్ న్యూస్):** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది.ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.

# ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్).. డేటా కోసం వైసీపీ డిమాండ్

పార్టీలకు అందుబాటులో ఉండటం అత్యవసరమని అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల వారీగా, బూత్‌ల వారీగా సులభంగా వెతకగలిగేలా డిజిటల్ జాబితాను ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలు, ఓటర్ల మార్పిడి వంటి అంశాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, భద్రతా చర్యలను బహిర్గతం చేయాలని కోరారు. సరైన ప్రక్రియ పాటించకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కుకు దూరం చేయకూడదని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధిత డిజిటల్ ఓటరు డేటాను తక్షణమే అందించాలని సీఈవోను కోరారు.

# మే 15న ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



అమరావతి **మే 07,( రిపబ్లిక్ న్యూస్):**: విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ చెప్పారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో పది సూత్రాల అమల్లో భాగంగా పాఠశాల, ఉన్నత విద్య అంశాలపై మాట్లాడారు. అధ్యాపక పోస్టుల భర్తీ డిసెంబర్ 2026 నాటికి నియామకాలు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరుగైన స్థానం సాధించేలా పరిశోధన, పరిశ్రమల భాగస్వామ్యం, అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలపై దృష్టి సారిస్తునట్లు చెప్పారు. ఎఫ్ఆర్ఎస్, లీప్ హైయర్, యూనిఫైడ్ అఫిలియేషన్ పోర్టల్ వంటి డిజిటల్ వ్యవస్థల ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల వివరాలను రియల్ టైంలో పర్యవేక్షించే విధానాన్ని అమలు చేస్తునట్లు తెలిపారు.

ఆధార్ ఆధారిత ధృవీకరణ ద్వారా కౌన్సెలింగ్ సమయంలో కుల ధ్రువీకరణ పత్రాల అవసరాన్ని తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 32 లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని చెప్పారు. 2026-27 విద్యాసంవత్సరానికి మరో 3.20 లక్షల మంది విద్యార్థులను చేర్చి మొత్తం నమోదు సంఖ్యను 35.21 లక్షలకు చేర్చే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు.

# ఆస్తి ప్రజల హక్కు

## పూర్వీకుల ఆస్తి వారి వారసత్వానికే చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## రూ.1.51 లక్షల కోట్ల పెట్టుబడులతో భారీ ప్రాజెక్టులు -వైసీపీపై ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఘాటు విమర్శలు





**శ్రీ సత్యసాయి / ఓడిచెరువు, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** "ఆస్తి ప్రజల హక్కు.. పూర్వీకుల ఆస్తి వారి వారసత్వానికే చెందాలి" అంటూ కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని స్పష్టం చేశారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ఓడిచెరువు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 530 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పంపిణీ చేశారు.

**ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ ప్రాజెక్టులు ఏర్పాటు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క పెద్ద పరిశ్రమ కూడా రాలేదు. కానీ ప్రతి కుటుంబంపై సుమారు రూ.8 లక్షల అప్పు మాత్రం మోపారు" అని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, పరిశ్రమలు, ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోనే రూ.1 లక్షా 51 వేల 700 కోట్ల భారీ పెట్టుబడులతో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ, రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పుట్టపర్తి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్నారు.
రైతుల భూ హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు వారసత్వ ఆస్తులపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**రైతులకు భూ పత్రాల పంపిణీ ద్వారా వారి హక్కులు మరింత బలోపేతం**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు భూ పత్రాల పంపిణీ ద్వారా వారి హక్కులను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, అభివృద్ధి, ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఎల్ఐసీ నరసింహులు, సొసైటీ అధ్యక్షుడు తుమ్మల మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం, కంచి సురేష్, గంటా శ్రీనివాసులు, జీవి ఆదినారాయణ, అంజనప్ప, బోరు రమణ, పీట్లా సుధాకర్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ శివప్రసాద్, ఎస్ఐ మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న సత్యసాయి తాగునీటి పథక కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆరోపించారు. గురువారం కొత్తచెరువు పట్టణంలోని సత్యసాయి పంప్ హౌస్ దగ్గర సత్యసాయి కార్మికులు మూడో రోజు సమ్మె సందర్భంగా మద్దతు తెలిపారు.

**ప్రజల దాహార్తి తీరుస్తున్న మంచినీటి పథకాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లాలకు సత్యసాయి మంచినీటి పథకం




ద్వారా వందలాది గ్రామాల ప్రజల దాహార్తి తీరుస్తున్న సత్యసాయి మంచినీటి పథకాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని ఈ పథకంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 536 మంది కార్మికుల పని చేస్తున్నారని నిత్యం గ్రామాలకు ఈ పథకం ద్వారా ఎన్ని ఇబ్బందులు ఉన్నా నీటి సరఫరా జరుగుతుందని అలాంటి ఈ పథకాన్ని నీరు గర్చే పద్ధతుల్లో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. 2026 బడ్జెట్లో ఈ పథకానికిసంబంధించి ఏమాత్రం కూడా నిధులు కేటాయించలేదని ప్రతి సంవత్సరం కూడా ఈ పథకానికి ఏడాదికి 30 కోట్ల రూపాయలు కేటాయించే వారిని ఈ సంవత్సరం జెడ్పీ నుంచి నిధులు తీసుకోవాలని చెప్పడం చూస్తుంటే ఈ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇప్పటికైనా ఈ పథకానికి నిధులు బడ్జెట్లో కేటాయించి కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి వినోద్ కుమార్, సతసాయి కామినేటి కార్మిక సంఘం నాయకులు రాము, నాగేంద్ర రెడ్డి, నాగేందర్ రెడ్డి, నరేష్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

## రైతుల చేతికే భూముల డిజిటల్ లాకింగ్ -రెండేళ్లకే అసైన్డ్ ఇళ్ల పట్టాలపై సర్వ హక్కులు

## సింగపూర్ పాలనా విధానాల అనుసరణతో ఉత్తమ రాష్ట్రంగా ఏపీ - కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి ప్రతినిధి, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** గత ప్రభుత్వం విధ్వంస పాలన నుండి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టరల్ల కాన్ఫరెన్స్లో మంత్రి పాల్గొన్నారు.

**భూ రికార్డులు తారుమారు చేయడానికి అస్కారం లేదు**

ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. సూపర్ సిక్సకు మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలోనూ ఈ రెండేళ్లలో సమూల సంస్కరణలు తెచ్చామన్నారు. భూ రికార్డులు తారుమారు చేయడానికి ఎటువంటి అస్కారం లేకుండా ప్రతి దశలోనూ భూ యజమానికి ఈ కెవైసీ సదుపాయం కల్పించామన్నారు. పట్టా భూముల 1బి, అడంగల్ ను ఆన్లైన్లో భూ యజమానులే స్వంతంగా లాక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. భూయజమానుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా మ్యుటేషన్లు గానీ, రిజిస్ట్రేషన్లు గానీ చేసే అవకాశం ఉండదన్నారు. కొత్త పాస్ బుక్ కూడా ఈకేవైసీ చేసి డ్రాఫ్ట్ పాస్ పుస్తకాన్ని రైతులకు చూపించి వారు సంతృప్తి చెందిన తర్వాతే ముద్రణకు పంపిస్తున్నామన్నారు. పేదలకు అసైన్ చేసిన ఇళ్ల పట్టాలకు గతంలో పదేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని వల్ల బడుగు కుటుంబాలకు ఆర్థిక భరోసా దొరుకుతుందన్నారు. పట్టణ గరిష్ఠ భూ పరిమితి చట్టం కింద నిషేధ జాబితాలో ఉన్న స్థలాల క్రమబద్దీకరణ



గడువు తేదీని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగిస్తున్నామన్నారు. క్రమబద్దీకరణ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, గతంలో ప్రభుత్వం వద్దకు రావాల్సి ఉండగా ప్రస్తుతం సీసీఎల్ఏదే స్థాయిలోనే ఆదేశాలు ఇచ్చే విధంగా సవరణ చేశామన్నారు. విలేజ్ సర్వీసు ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ 1.36 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించామన్నారు. రాష్ట్రంలో 33,440 ఎకరాల షరతుల గల పట్టా భూములు ఉండగా 33,012 ఎకరాల భూములపై కూడా రైతులకు పూర్తి హక్కులు కల్పించామన్నారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన భూములను రద్దు పరిచే అధికారాన్ని కలెక్టర్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్టమెంట్లను అనుసంధానించి బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూమి రికార్డులకు అత్యున్నత భద్రత కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్లంతా ప్రభుత్వ ఆశయాలు, ఉద్దేశ్యాలను మరింత లోతుగా అర్థం చేసుకొని చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.

**సింగపూర్ పర్యటనలో ఎంతో నేర్చుకున్నాం**

వారం రోజుల పాటు సాగిన సింగపూర్ పర్యటనలో పాలనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గతంలో ఎన్నో సార్లు సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పటికీ ఈ పర్యటన మాత్రం చాలా ప్రత్యేకమన్నారు. ఆంధ్రప్రదేశ్కు గ్రామ, వార్డు సచివాలయాల రూపంలో భారీ వ్యవస్థ ఉండగా సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలన్నారు. మనం 500 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి ఉండగా, వాటినకి సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించి పని చేయించాలన్నారు. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌళిక వసతులను సిద్ధం చేసి ఉంచేలా చూడాలన్నారు. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్టంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకోవాలన్నారు. ఇప్పటికే ఏపీ దేశంలో ఉత్తమ విధానాలను అనుసరిస్తూ ఉండగా సింగపూర్ విధానాలను కూడా మేళవింపు చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మారుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# ఆళ్లగడ్డ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్

**నంద్యాల, మే 7, (రిపబ్లిక్ న్యూస్):** ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అలాగే అక్కడ పని చేస్తున్నటువంటి టీచర్లకు సెలవు దినాల్లో అడ్మిషన్లు చేపించాలంటూ ఒత్తిడి తీసుకోవడం చాలా సిగ్గుచేటు ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం సమ్మర్ హాలిడేస్ ప్రభుత్వం ప్రకటించింది. అయినా కూడా కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల్లో వచ్చే అకాడమీ కేర్ అడ్మిషన్లు ముందస్తుగానే నిర్వహించడం చాలా దుర్మార్గమైన పరిస్థితి ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు అకస్మాత్తుగా ఈ విద్యాసంస్థలను తనిఖీ చేయాలి .లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.



# అసాంఘిక కార్యకలాపాలు, శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## - సీఐ కంబగిరి రాముడు

**ఎమ్మిగనూరు,మే, 7, (రిపబ్లిక్ న్యూస్ )** ఎమ్మిగనూరు పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కంబగిరి రాముడు స్పష్టం చేశారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి బదిలీపై ఎమ్మిగనూరు పట్టణ సిఐ గా భాద్యతలు స్వీకరించినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని, అదేవిధంగా ఏవేని అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు.



ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలపై కూడా దృష్టి సారిస్తామన్నారు. బాధితులు ఎవరైనా ఏదైనా సమస్యలపై తనను నేరుగా కలవవచ్చని, చట్ట పరిధిలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు పుష్పగుచ్చాల అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్యవంతమైన నేల కోసం జీవన ఎరువులు


## - తహసిల్దార్ పద్మావతి

### ఎరువుల వాడకంపై ప్రచార వారోత్సవాలు




**బండి ఆత్మకూరు, మే 7, (రిపబ్లిక్ న్యూస్):-** ఆరోగ్యవంతమైన నేల కోసం రైతులు పంట పొలాలకు రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన సేంద్రియ ఎరువులు చల్లుకోవాలని తహసిల్దార్ పద్మావతి సూచించారు. గురువారం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో ధర్తీమాత బచావో అభియాన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతిని పంటలకు నష్టం కలగజేస్తుందన్నారు. ఇందుకోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రసాయన ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక వారోత్సవాలను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఏవో మాట్లాడుతూ రైతులు సగటున ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే ఖరీఫ్ సీజన్లో వినియోగించాలన్నారు. రవి సీజన్లో ఎకరాకు మూడు బస్తాల యూరియా మాత్రమే వేసుకోవాలన్నారు. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వినియోగించడం వల్ల పంటకు నష్టమే కలగజేస్తుందనీ వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో వెంకటరమణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న యువనాయకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 7(రిపబ్లిక్ న్యూస్)**
గురువారం రోజునపాణ్యం నియోజకవర్గ : ఓర్వకల్లు మండలం లోని కాల్వబుగ్గ టీటీడీ కళ్యాణ మండపం నందు బేతంచర్ల రాంభూపాల్ రెడ్డి కుమారుడు వివాహా శుభకార్యాయానికి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి

## కన్నమడకల గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమం ర్యాలీ


### మండల విద్యాశాఖ అధికారి జి,ఓంకార్ యాదవ్







**ఓర్వకల్లు ప్రతినిధి, మే 7(రిపబ్లిక్ న్యూస్)** గురువారం రోజునకన్నమడకల గ్రామం నందు బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్ , ఓర్వకల్లు గ్రామీణ బ్యాంక్ చైర్మన్ సుధాకరయ్యా ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జి గోపాలకృష్ణయ్య , రహీం తుల్లా బేగ్ గారు మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా MEO ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి





**చిప్పగిరి, మే 7 (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోణ గ్రామంలో గురువారం బోరింగి సుంకన్న కుమారుడు వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి నూతన వధూవరులను ఆశీర్వదించారు , అలాగే పెళ్లి కుమారుడు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మహానంది , గారింటి నాగేంద్ర, వైయస్సార్పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కోడూరులో విద్యార్థులకు మూడు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం



**బండి ఆత్మకూరు, మే 7, (రిపబ్లిక్ న్యూస్):-** విద్యార్థులు,యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రోబోటిక్ మూడు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సొసైటీ చైర్మన్ మన్నే కుమార్ తెలిపారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలోనీ ప్రత్యేక పాఠశాల ప్రాంగణంలో ఈశిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. శిక్షణ కార్యక్రమంలో సాంకేతిక నైపుణ్యం గల నిపుణుల చేత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నేటి ఈ చిన్న శిక్షణ కార్యక్రమం రేపటి యువత ఉజ్వల భవిష్యత్తు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో శిక్షణ సమయం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు, యువతి, యువకులు తమ పేర్లు నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9866760632, 8465049380 నెంబర్లలో సంప్రదించగలరని ఆయన విన్నవించారు.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల సందర్శన - తహసిల్దార్ పద్మావతి



**బండి ఆత్మకూరు, మే 7, (రిపబ్లిక్ న్యూస్):-** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తహసిల్దార్ పద్మావతి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని కడమల కాలువ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆమె వివరించారు. మండలంలోని ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతినెల నాలుగు గురువారాలు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల నుండి రెవెన్యూ శాఖతోపాటు అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు స్వీకరించబడతాయని ఆమె తెలిపారు. వీటిని పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందని తహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు సన్మానం



**గుత్తి మే 07: (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి పట్టణంలోని మోడల్ స్కూల్ లో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మేమొంటో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హర్షిత 584 అనురా 583 హర్షవర్ధన్ 578 లికిత 578 ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో గవర్నమెంట్ స్కూల్లో మోడల్ స్కూల్ గుత్తి మండలం టాపర్ గా రావడం అది చాలా సంతోషం ఇయ్యమని 500 మార్క్స్ 22 మెంబర్స్ సాధించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యమని, అది ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మోడల్ స్కూల్ విద్యార్థులు రాణించడం హర్షదగ్గ విషయమని ఈ విజయం ఎంతో గర్వించే విషయమని నారా లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలు రైసింగ్ స్టార్లు షైనింగ్ స్టార్లు విభజించి వాళ్ళల్లో వాళ్ళ కాంపిటీషన్ పెట్టడం వల్ల మన రాష్ట్రంలోనే గవర్నమెంట్ స్కూల్లో అత్యధిక మార్కులు సాధించడం జరిగినది అలాగే 100 డేస్ యాక్షన్ ప్లాన్ అంటూ పిల్లలకు ప్రతిరోజు ఒక సబ్జెక్టు స్లిప్ టెస్ట్ నిర్వహిస్తూ పిల్లలని బాగా ఇంప్రూమెంట్ చేసి అందుకు తగినట్టుగా టీచర్స్ కావచ్చు ప్రిన్సిపాల్ కావచ్చు తగిన జాగ్రత్తలు తీసుకొని ఈ మార్కులు సాధించడం జరిగినది నారా లోకేష్ ఇంకా మునుముందు మంచిగా సంస్కరణలు తీసుకొని రావాలని అలాగే విద్యార్థులు కూడా కోరుకుంటున్నారు విద్యార్థులు అంత కలిసి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసస్త కుమారి టీచర్స్ విశాలాక్షి సుబ్బారాయుడు అశోక్ సిబ్బంది పేరెంట్స్ కమిటీ మెంబర్స్ శ్రీధర్ మనోహర్ బాలకృష్ణ చంద్రమోహన్ లక్ష్మీ కమిటీ మెంబర్లు విద్యార్థులు పేరెంట్స్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొనడం జరిగినది

# ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**అనంతపురము కలెక్టరేట్, మే 07,(రిపబ్లిక్ న్యూస్):** అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిరస్మరనీయ మని భారత దేశ స్వాతంత్రం కోసం ఆనాడు బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డిఆర్ఓ మాలోల తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**అల్లూరి గిరిజన ప్రజల హక్కుల కోసం పోరాటం**

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వంఅధికారికంగా నిర్వహించడం ఒక గొప్ప కార్యక్రమం అని, తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోలా పేర్కొన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజుదేశం కోసం, గిరిజన ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి తన ప్రాణాన్ని ఒడ్డి త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు అల్లూరి సీతారామ రాజు అని తెలిపారు.సమాజంలో తన కోసమో, తమ కుటుంబం కోసమో పోరాడిన వ్యక్తి కాదు అల్లూరి అని కొనియాడారు. గిరిజనుల్లో చైతన్యం రగిలించి వారి హక్కుల కోసం పోరాటం చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన ధీరోదాత్తుడు మన మన్యం వీరుడు అల్లూరి అని అన్నారు. గిరిజనులకు వారి అభివృద్ధి, సంక్షేమానికి నేడు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చట్టాలతో మేలు చేస్తోందని పేర్కొన్నారు.

**ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అల్లూరి**

గిరిజన సంఘం నాయకులు పోలా వీరాంజనేయులు, సాకే చిరంజీవి, వేరు వేరుగా మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్రం కోసం 27 ఏళ్ల చిన్న వయసు ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని కొనియాడారు. నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. భావితరాలు సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే గిరిజన సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, హెచ్ డబ్ల్యు ఓ చంద్రశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ డి ఏ ఆధ్వర్యంలో విజన్ 2047 అభివృద్ధి వైపు కోడూరు






### ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.

**ఓబులవారిపల్లి మే 7 రిపబ్లిక్ న్యూస్.**

ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు ను అభివృద్ధి వైపు నడిపించేందుకు విజన్ 247 కార్యక్రమం గురువారం రైల్వేకోడలు నిర్వహించడం జరిగినది, రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా సి వి ఏ పి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల మండలస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు, యువ నేత ముక్క సాయి వికాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సమావేశంలో అరవ శ్రీధర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి శాఖకు నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కె.పి.ఐ. ఎస్ కు అనుగుణంగా నెలవారీ, త్రైమాసిక, వార్షిక లక్ష్యాలను సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం మరియు నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రత్యేక అధికారి సి ఎస్ ఓ నియోజకవర్గ వెబ్‌సైట్ పోర్టల్ పనితీరు సి వి ఏ పి యూనిట్ విధులు, అమలు విధానాలపై అధికారులకు వివరించారు. డేటా ఆధారిత పరిపాలన ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు సి వి ఏ పి యూనిట్ హెడ్ అయిన యంగ్ ప్రొఫెషనల్ కె.పి.ఐ డేటా నిర్వహణ, రిపోర్టింగ్ విధానం, టార్గెట్ ట్రాకింగ్ సిస్టమ్ మరియు శాఖల పనితీరు సూచికలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల, విద్యాశాఖ, ఇంధన శాఖ, గృహనిర్మాణ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి ( సి ఎస్ ఓ ) సి వి ఏ పి యూనిట్ హెడ్ యంగ్ ప్రొఫెషనల్ మరియు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యాల సాధనకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఏపీఎండిసి సంస్థ పరిరక్షణ కోసం

# మే18న చలో ఏపీఎండీసీ.




**ఓబులవారిపల్లి మే 7 రిపబ్లిక్ న్యూస్.**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఏపీ ఎం డి సిసంస్థ పరిరక్షణ కోసం మే 18న చలో ఏపీఎండిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు,

ఏపిఎండిసి,సంస్థ పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం కౌన్సిల్ సభ్యుడు సిహెచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరులో గురువారం జరిగినది, ఈ సమావేశం లో ఏపీఎండీసీ పోరాట కమిటీ కన్వీనర్ కందారపు మురళి మాట్లాడుతూ, సంస్థను కాపాడుకునే బాధ్యత కార్మికులు, మిల్లు ఓనర్లు, వీటి పైన ఆధారపడిన ఈ ప్రాంత ప్రజలు ఐక్యమై పోరాడి సంస్థను పది కాలాలపాటు మనుగడ సాధించే విధంగా నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యక్ష పరోక్షంగా దాదాపు 30 వేల మంది పైగా దీనిపైన ఆధారపడి జీవిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం, లోని పెద్దలు, అధికారులు, పెద్ద కాంట్రాక్ట లతో, కుమ్మక్కై, 60 లక్షలు బల్క్ టెండరు కట్టబెట్టడం వల్ల, సంస్థ మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. సంస్థ అభివృద్ధికి, ఇల్లు భూములు ఇచ్చిన, ప్రజలకు, కార్మికుల కు ఉద్యోగ భద్రత, స్థానిక మిల్లులకు, బెరైటీస్, ఇవ్వాలని, బెరైటీస్ రాయిని ఎక్స్పోర్ట్ చెయ్యకుండా, పౌడర్ ను మాత్రమే ఎక్స్పోర్ట్ చేసి ఈ ప్రాంత మిల్లులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలన్నారు , అంతర్జాతీయ మార్కెట్ ఒకే సంస్థ, ఒకే ధర, ఉండాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న చలో ఏపీఎండిసీ,కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండే, సంతకాల సేకరణ తోందని సంస్థ పరిరక్షనే నినాదంగా ఈ ఉద్యమం చేపడుతున్నామని ఆయన అన్నారు,సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రజా ఉద్యమం నడపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో,సీఐటీయూ తిరుపతి జిల్లా అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్యం, ఏపీఎండీసీ బెరైటీస్, మిల్ అసోసియేషన్, అధ్యక్షులు, మాచినేని, విశ్వేశ్వర నాయుడు, పారిశ్రామిక వేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త గునిపాటి, చెన్న రాయుడు, పారిశ్రామిక వేత్త పోతల లక్ష్మీనారాయణ,పారిశ్రామిక వేత్త కౌలూరి రమణారెడ్డి,పారిశ్రామిక వేత్త కస్తూరి రాజయ్య నాయుడు,పారిశ్రామిక వేత్త సరిత,పారిశ్రామిక వేత్త గజ్జల శ్రీనివాసులు ,మరియు ఏపీఎండీసీ కార్మిక సంఘ నాయకులు, ఆర్ వెంకటేష్, దేవకుమార్ రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు, గుణపాటి వేణు, లావులూరి చరణ్, గంటా రాజా, చేను శివ, లావులూరి రాజేష్, జాన్ ప్రసాద్, లతీఫ్ , తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఆయుధం.. మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

## మహిళల భద్రతే లక్ష్యం.. "మీ రక్షణ మా బాధ్యత" -మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు

**దేవనకొండ, మే 7 (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :-**
మహిళలపై పెరుగుతున్న నేరాలను అరికట్టడం, మహిళల్లో ధైర్యం మరియు చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా దేవనకొండ మండలంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "మీ రక్షణ మా బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, దేవనకొండ సీఐ వేణుగోపాల్, ఎంపీడీవో జ్యోతి పాల్గొని మహిళలకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళలపై వేధింపులు, గృహహింస, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, మోసాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. డీఎస్పీవెంకటరామయ్య మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక చట్టాలు, ప్రత్యేక సేవలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండటం చాలా అవసరమన్నారు.





మహిళలకు వివరించిన ముఖ్యమైన చట్టాలు
గృహహింస నిరోధక చట్టం 2005:భర్త లేదా కుటుంబ సభ్యుల నుండి శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులు ఎదురైతే మహిళలు ఈ చట్టం కింద ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. బాధిత మహిళలకు రక్షణ, నివాస హక్కు మరియు న్యాయ సహాయం లభిస్తాయని తెలిపారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006:18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని అధికారులు తెలిపారు. బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పోక్సో చట్టం (పోసిసో యాక్ట్ ):పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాలను అరికట్టేందుకు ఈ చట్టం అమల్లో ఉందని చెప్పారు. చిన్నారులపై జరిగే ఏ వేధింపునైనా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలపై చట్టాలు:సోషల్ మీడియా ద్వారా మోసాలు, ఫేక్ అకౌంట్లు, ఫోటోలు మార్ఫింగ్, ఆన్‌లైన్ వేధింపులు వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. శ్రీ శక్తి యాప్‌పై అవగాహనమహిళల భద్రత కోసం రూపొందించిన "శ్రీ శక్తి యాప్" ఎలా పనిచేస్తుందో డీఎస్పీ వెంకటరామయ్య, ఎంపీడీవో జ్యోతి, సీఐ వేణుగోపాల్



మహిళలకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లో ఉన్న ఎస్ఓఎస్ బటన్ నొక్కితే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం చేరుతుందని తెలిపారు. మహిళల లైవ్ లొకేషన్ కూడా పోలీసులకు అందడంతో తక్షణ సహాయం అందించవచ్చని చెప్పారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో శ్రీ శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహనఅధికారులు మహిళలకు పలు అత్యవసర సహాయ నంబర్ల గురించి వివరించారు. 100 / 112: అత్యవసర పోలీస్ సహాయం కోసం1091: మహిళల హెల్ప్‌లైన్181: మహిళా సహాయ కేంద్రం1098: చిన్నారుల సహాయ హెల్ప్‌లైన్,1930: సైబర్ మోసాల ఫిర్యాదుల కోసంఈ నంబర్లకు కాల్ చేస్తే తక్షణ సహాయంఅందుతుందని తెలిపారు. ఎలాంటి బెదిరింపులు, వేధింపులు ఎదురైనా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.
కార్యక్రమంలో మహిళా పోలీసులు కూడా పాల్గొని మహిళలకు స్వీయ రక్షణ, అప్రమత్తత, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలను వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సమాచారంపై ఆసక్తి కనబరిచారు. మహిళల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి , అల్లూరి సీతారామరాజు వర్ధంతి

## ప్రభుత్వ వైద్యశాల నందు ప్రజలకు స్వేచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం

**బేతంచెర్ల ప్రతినిధి, మే 7 (రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల నందు ప్రజలకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర మరియు ,పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టం పై ,వాతావరణ కాలుష్యం పై, ఆరోగ్యం, పలు అంశాల పై అవగాహణ సదస్సు
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మహావృక్షాలుగా చేసి, ప్లాస్టిక్ ని వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి,స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం,సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి,బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మే 7న జాతీయ గీతం రచయిత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి మరియు స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా,బేతంచెర్ల పట్టణం, బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన మన జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయభాస్కర్, సిస్టర్స్ ఆర్. వసంత, ఏ. ఇంద్రజ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేష్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు1, భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మే 7, 1861 జన్మించారు. ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి గా పేరుగాంచిన మహానుభావులు రవీంద్రనాథ్ ఠాగూర్ . రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. దేశభక్తి గీతాలను పాడాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన "జనగణమణ" ను జాతీయ గీతంగా ప్రకటించారు. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా ,గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, 1941 ఆగష్టు 7న మరణించాడు.
2) భారత స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జూలై 4, 1897 జన్మించారు. ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్యం వస్తుందని నమ్మి , దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. ఆదివాసులతో కలిసి బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీ కొట్టాడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే 1924 మే 7 అల్లూరి సీతారామరాజు అమరవీరుడయ్యాడు. శ్రీ సీతారామరాజు మరణించినా అతడు రగిలించిన విప్లవాగ్ని చల్లారలేదు. రా









తమ్ముడూ! వీరుడు మరణింపడు. విప్లవానికి పరాజయం లేదు. చిందిన వీరుని రక్తం చిరకాలము ప్రవహిస్తూ ఉంటుందని మన్యం వీరులు బ్రిటిష్ వారి పై యుద్ధం కొనసాగించారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్తలు డోన్ పి. మహమ్మద్ రఫి,బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వేంకటేశ్వర్ల కోరారు.

### భ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

,పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టం పై ప్రజలకుబేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,
సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి లు అవగాహణ కల్పించారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మన దేశం లో గణాంకాలు పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులు వల్ల దంపతులు మగపిల్లాడు పుడితే బాగుంటుందని భావించడం వల్ల ఆడపిల్లల భ్రూణ హత్యలు జరుగుతున్నా కారణంగా ఇలాంటి హత్యలను నిలువరించేందుకు ప్రభుత్వం 1994లో పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహణతో అక్రమ లింగనిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై సమాచారం అందించడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఈ చట్ట అమలుకు సహకరించాలనిబేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వేంకటేశ్వర్ల,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని అన్నారు. ఆడబిడ్డలను పుట్ట నిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దామని బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అలాగే బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ప్రజలకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, ప్రజలు విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు

# నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందిన వారిని తొలగించండి

**ఇచ్చిన జీతాలను వారి నుండి రికవరీ చేయాలి**
**వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
**నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారి అడ్మిషన్లు రద్దు చేయాలి**
**ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జేఎన్టియూ విసి కార్యాలయం ఎదుట ధర్నా**

**అనంతపురం జేఎన్టీయూ, మే 07,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో అక్రమ ఉద్యోగాలపై విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ వీసీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగం లైబ్రరీని అక్రమ పద్ధతులలో నకిలీ సర్టిఫికెట్లు సృష్టించారని తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థిని ఇంకా ఎస్కే యూనివర్సిటీలో ఎంఎల్ఐసీ డిపార్ట్మెంట్లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ కోర్సు పూర్తి చేసుకున్నట్టు సర్టిఫికెట్ లను సృష్టించి వాటి ద్వారా ఏజెన్సీ రూపంలో ఔట్సోర్సింగ్ జాబును కట్టబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఒక ఉద్యోగం ఇచ్చేటప్పుడు విద్యార్థి పెడుతున్నటువంటి సర్టిఫికెట్లు ఒరిజినలా లేదంటే ఫోర్జరీ సంతకాలు చేశారా అని విచారణ జరపకుండా డైరెక్ట్ గా ఉద్యోగంలో



చేర్చుకోవడం సరైనది కాదని మండిపడ్డారు.
కనీసం ఉద్యోగం పొందేటప్పుడు జేఎన్టియూ రిజిస్టర్ సర్టిఫికెట్లు ఒరిజినలా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కోర్సు పూర్తయినట్టు సర్టిఫికెట్లు ఫోర్జరీ చేసినటువంటి వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. పీజీ చదువుతున్న అభ్యర్థికి లైబ్రరీ అసిస్టెంట్ పోస్ట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఓటిపిఆర్ఐ లో లైబ్రరీ అసిస్టెంట్ ఉద్యోగం అవసరమని సంచాలకులు వీసీకి అభ్యర్థించారు అయితే సంచాలకుల అభ్యర్థన మేరకు జేఎన్టీయూ ఉన్నతధికారులు నియామకానికి అనుమతి ఇచ్చారు. అక్కడ పోస్ట్ కాళీ ఉంది దాన్ని ఫుల్ చేయడం సరైనదే కానీ అక్రమ సర్టిఫికెట్లు పెట్టి దొడ్డి దారిన ఉద్యోగం పొందడం సరైనది కాదని,కరువు జిల్లా అనంతపురం జిల్లాలో ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి విద్యను అభ్యసిస్తూ పక్క జిల్లాలకు వెళ్లి చదువుకొని నోటిఫికేషన్లు విడుదలైన వెంటనే తాము ఉద్యోగం పొందాలనే ఆశతో ఒకవైపు విద్యార్థి నిరుద్యోగులు ఎదురుచూస్తూ ఉంటే కొంతమంది వ్యక్తులు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కానీ .. చిన్న చిన్న ఉద్యోగాలు కానీ ఫోర్జరీ సంతకాలతో పాస్ అయినట్టు సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలకు పొందుతున్నారన్నారు.

### కార్తికేయ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి

ఫోర్జరీ సంతకాలు చేసినటువంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ సంఘటన పై విచారణ జరిపించాలని జేఎన్టీయూ విసి ని కోరారు. సర్టిఫికెట్లు ఒరిజినల్ లేదా అని చూడకుండా ఉద్యోగాన్ని కల్పించిన కార్తికేయ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం జేఎన్టీయూ వీసికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృధ్వి, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కేశవ గౌడ్, బీసీ యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్కేయూ హేమంత్ కుమార్, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘన సత్కారం

**అనంతపురం క్రైమ్, మే 07,( రిపబ్లిక్ న్యూస్):**
విశ్రాంత పోలీసు అధికారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు, విశ్రాంత ఐజీపీ డాక్టర్ సి.ఆర్. నాయుడు కు అనంతపురంలో ఘన సత్కారం నిర్వహించారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత అదనపు ఎస్పీ షేక్ రజాక్, ఉపాధ్యక్షుడు, విశ్రాంత అదనపు ఎస్పీ డి. సత్యనారాయణ అనంతపురం పోలీసు అధికారుల అతిథి గృహంలో డాక్టర్ సి.ఆర్. నాయుడును గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం,



శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు, సభ్యుల యోగక్షేమాల గురించి గౌరవ అధ్యక్షుడు వివరాలు తెలుసుకున్నారు. విశ్రాంతి పొందిన ప్రతి పోలీసు అధికారిని సంఘంలో సభ్యుడిగా చేర్చేలా చర్యలు తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే అవసరమైన సభ్యులకు న్యాయ సలహాలు, కౌన్సిలింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# కర్నూలు టీవీ9 ప్రజా కాలనీ నుండి బి తాండ్రపాడు చెరువు వరకు

## గుంతల రోడ్డును బాగు చేసి రోడ్డు వెంబడి లైట్లు వెయ్యాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు డిమాండ్ .**





**కర్నూలు ప్రతినిధి, మే 7,(రిపబ్లిక్ న్యూస్)**
టీవీ9 ప్రజా నగర్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ బృందం పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని శ్రీనివాసరావు ఈ విధంగా అన్నారుట9 ప్రజా కాలనీ ఏరియాలో సుమారు16 సంవత్సరాలుగా దాదాపు1000 కుటుంబాలు నివసిస్తున్నాయి వీరికి గతంలో 2009లో కాలనీ నిర్మించి ఇక్కడ నివాసం ఉండే విధంగా ప్రజలకు చెప్పి వారికి ఎలాంటి సమస్య వచ్చినా మేము నెరవేరుస్తామని చెప్పి ఇక్కడ గృహ సముదాయం నిర్మించి ఇచ్చారని ఇక్కడ మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్న వారందరూ నిరు పేదవారు వీరు ఆటో నడుపుతూ దినకూలి పని హమాలీ పని భవన నిర్మాణ కార్మికునిగా కొందరు మరికొందరు రైతు కూలీలుగా పని చేసుకుంటూ చాలీచాలని దినసరి కూలీలతో కుటుంబాలను పోషించుకుంటూ ఉన్న వీరికి
సుమారు 16 సంవత్సరాలు కావస్తున్న ఇక్కడ మౌలిక వసతులు సరిగ్గాలేవుఅని ముఖ్యంగా
టీవీ 9 ప్రజా కాలనీనుండి కర్నూలు బస్టాండ్ వరకు రాను పోను ఉదయము సాయంత్రం మరియు మధ్యాహ్నము బస్సు తిరిగే విధంగా చూసి అలాగే బి తాండ్రపాడు చెరువు దగ్గర నుండి టీవీ9 ప్రజా కాలనీ వరకు మార్గం సరిగా లేదు అంతా గుంతలమయం ఆ గుంతలు ఉన్నందువలన చాలామంది కిందపడి కాళ్లు చేతులు అంగవైకల్యం పొందిన వారు ఉన్నారు ఆ గుంతలలో ఆటోలు పోతున్నప్పుడు నడుములు కలుక్కుమని L4 /5 సమస్యలు అలాగే గర్భిణీ స్త్రీలు కూడా చాలా ఇబ్బందికరంగా భయ భయముగా ప్రయాణం చేస్తున్నారుఅని ఇక్కడ నివసిస్తున్న ప్రజలు అర్ధరాత్రి ఏదైనా అవసరం పడి సిటీకి పోవాలన్నా ఈ మార్గము వెమ్మమ్మడి లైట్లు లేవు కనుక మార్గం వెంబడి స్ట్రీట్ లైట్స్ వేసి రోడ్డును బాగు చేసి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కోరుచున్నది అన్నారు ఈ పర్యటన బృందంలో బుడ్డల బువ్వమ్మ ఆటోమధు అంజి ఈరన్న కృష్ణ పద్మ గిడ్డన్న మంజుల రమేష్ రాము సలీమా పాల్గొన్నారు

# ఘనంగా కీ.శే. చమన్ సాబ్ వర్ధంతి

**చమన్ సాబ్ ఆశయాలను కొనసాగిస్తాం -భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు**

**ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు,పరిటాల కుటుంబం ఘన నివాళి**





**అనంతపురం / రాప్తాడు, మే 07,(రిపబ్లిక్ న్యూస్):**

చమన్ సాబ్ ఆశయాలను కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గురువారం కీ.శే. చమన్ సాబ్ 8వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం ఆర్.కొత్తపల్లిలోని ఆయన ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఘాట్ ప్రాంతం ఉదయం నుంచే జన సందోహంతో కిక్కిరిసిపోయింది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కీ.శే. చమన్ సాబ్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగానికిలోనయ్యారు. “ఆయన చూపిన ప్రజాసేవలోనే ముందుకు సాగుతాం. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. అందులో భాగంగానే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ ఘాట్ వద్ద నివాళులర్పించారు. చమన్ సాబ్ ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన నాయకుడని, ఆయన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. జిల్లా నలుమూలలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# రైతు సమస్యల పరిష్కారానికే ఒక నెల్లోఒక గ్రామం, యామినీ రెడ్డి.





**ఓబులవారిపల్లి మే 7 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర ప్రభుత్వం విన్నత్వంగా చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక నెల్లో ఒక గ్రామం ప్రకారం ఆ గ్రామంలో నెలలో నాలుగు పర్యాయాలు అనగా 4 గురువారాలు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దారు యామిని రెడ్డి తెలియజేశారు ఇందులో భాగంగా ఈరోజు రైతు సమస్యలపై నిర్వహించిన ప్రజావేదికలొ భాగంగా గురువారం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరం పాడు గ్రామపంచాయతీలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ సదస్సు నిర్వహించడం జరిగినది, ఈ సదస్సుకు హాజరైన రైతులను ఉద్దేశించి తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. రైతులకు సంబంధించిన భూ సమస్యలు మరియు గ్రామములోని ప్రజలకు సంబంధించిన మౌలిక సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాల ద్వారా సమస్యలను అందిస్తే వాటిని సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యసాధ్యులను చర్చించి వెంటనే వాటికి పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు, ఒక విలేజ్లో ఒక నెలలోనాలుగు సార్లు విజిట్ చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని యామిని రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, మండల అభివృద్ధి అధికారులు ఉన్నారని ఆ శాఖలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న వారి దృష్టికి తీసుకువచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు సదస్సులో పాల్గొన్న ప్రజలకు పిలుపునిచ్చారు,కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరై శాఖపరమైన సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో పలు ప్రజా వినతులు వచ్చాయని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం వి ఎన్ రాజేందర్ మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరెడ్డి వీఆర్వోలు పంచాయతీ అధికారులు గ్రామస్తులు రైతులు పాల్గొనీ సభను విజయవంతం చేశారు

# కొండా సురేఖ వ్యాఖ్యలు అభ్యంతరకరం

**ఎండోమెంట్ మంత్రిగా ఇలానేనా వ్యాఖ్యానించేది**

**మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**



**హైదరాబాద్,మే 07,( రిపబ్లిక్ న్యూస్):** జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం హైదరాబాద్ లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమిషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమిషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

-------

# పొన్నంకు మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు




**న్యూఢిల్లీ,మే 07,( రిపబ్లిక్ న్యూస్):**తెలంగాణ రవాణా శాఖ పనితీరును కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్రమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి పొన్న ప్రభాకర్‌ని ప్రశంసిస్తూ నితిన్ గడ్గరీ గురువారం లేఖ రాశారు. చెక్‌పోస్టుల రద్దు నిర్ణయంపై ప్రశంసలు కురిపించారు. వాహన్ సమీకరణపై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ప్రశంసించారు. రోడ్డు భద్రత చర్యల్లో తెలంగాణ ముందంజలో ఉందని కొనియాడారు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణపై ప్రశంసలు కురిపించారు. ప్రజా అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

-------

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

**ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ**



**అమరావతి,మే 07,( రిపబ్లిక్ న్యూస్):**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై
సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

# విశాఖ బీచ్‌రోడ్‌లో అల్లూరి స్ఫూర్తి యాత్ర

**యాత్రలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు మాధవ్**



**విశాఖపట్నం,మే 07,( రిపబ్లిక్ న్యూస్):**స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన విప్లవ నాయకుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ’అల్లూరి స్ఫూర్తి యాత్ర’ నిర్వహించారు. గురువారం ఉదయం విశాఖ బీచ్ రోడ్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి భారీ సంఖ్యలో కార్లు, బైక్‌లతో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర ఆయన జీవితం, పోరాటం సంబంధిత ప్రాంతాల మీదుగా సాగింది. బ్రిటిష్ వారు అల్లూరి సీతారామరాజును బంధించిన మంప గ్రామం మీదుగా, ఆయనను కిరాతకంగా కాల్చి చంపిన రాజేంద్రపాలెం ప్రాంతాన్ని బీజేపీ నేతలు సందర్శించనున్నారు. అక్కడ నుంచి అల్లూరిని ఆంగ్లేయులు సమాధి చేసిన కె.డి.పేట చేరుకొని ఘన నివాళులు అర్పించనున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో దబాయంపులు !

ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్లపాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్రులు, అధికారులు పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలమీదే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతు న్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటలు బాగానే పండుతున్నాయి. గోదాముల్లో ఫుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత



సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు.

లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరి స్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

## గోధుమ ధరల పతనం

**• పిండి ధరలు మాత్రం పైపైకి**



**న్యూఢిల్లీ,మే7:** గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్‌పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. అయితే ఈ మద్దతు అనేది రాష్ట్రాలన్నింటిలో ఒకేలా ఉండదు. ఫలితంగా అన్నదాతలు తమ పంటను తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ధరలు తగ్గినా వినియోగదారునికి కలిగే ప్రయోజనం స్వల్పమే. సేకరణ బలహీనంగా ఉన్నప్పుడు రైతులు అయిన కాడికి తమ పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో రొ÷-టటెల తయారీకి ఉపయోగించే గోధుమ పిండి కోసం వినియోగదారులు గరిష్ట ధరలు చెల్లిస్తూనే ఉన్నారు.

## నిధులు లేని కార్పోరేషన్లకు చైర్మన్ల నియామకం

**• బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేయడం తగదు: వేముల**

**నిజామాబాద్,మే7:** సీఎం రేవంత్‌రెడ్డికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ నిధులు విడుదల చేయడంపై లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దకుతుందని విమర్శించారు. మాల, మాదిగ, సంత సేవాలాల్, కుమ్రంభీం, ఏకలవ్య, మైనార్టీ కార్పొరేషన్లకు ఒక రూపాయి కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం, వారి పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, మేదర, వాల్మీకి, బోయ తదితర కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సంక్షేమం కంటే అనుచరులను సంతృప్తిపరచడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లు ప్రకటించడం పట్ల తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 33 కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడం హాస్యాస్పదమని ఆక్షేపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో, మొదటి దఫాలో నియమితులైన చైర్మన్లు ప్రజలకు ఒక రూపాయి కూడా సాయం చేయకుండా వారి పదవీకాలాన్ని ముగించారని గుర్తు చేశారు. 33 కార్పొరేషన్లకుగాను 21 కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా వాటి అసలు ఉద్దేశాన్ని నీరుగార్చారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నిలదీస్తే సరైన సమాధానం లేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి చేతులు దులుపుకోవడం మానేసి, ఆయా కులాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.




## 12న అసోంలో ప్రభుత్వ ఏర్పాటు



**గౌహతి,మే7:** అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతోపాటు, పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత ముఖ్యమంత్రలు, డిప్యూటీ సిఎంలు హాజరుకానున్నారు. గౌహతిలోని ఖానాపారాలోని వెటర్నరీ ఫీల్డ్ అంటే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. కాగా, సిఎంగా మూడోసారి హిమంతబిశ్వ శర్మ ప్రయాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రం నుంచి పరిశీలకుడిగా జెపి నడ్డాను బిజెపి అధిష్టానం నియమించింది. ఇప్పటికే హిమంతబిశ్వశర్మ తన సిఎం పదవికి రాజీనామా చేశారు.

## కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పరిశీలకులు

**ముఖ్యమంత్రి అభ్యర్థిపై తర్జనభర్జనలు**



**తిరువనంతపురం,మే7:** కేరళంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫలితాలు వెలువడి మూడు రోజులు గడిచినప్పటికీ.. సిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై స్పష్టత వెలువడలేదు. 140 మంది సభ్యులున్న కేరళం అసెంబ్లీలో యుడిఎఫ్ 102 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ 63 స్థానాలను గెలుచుకోగా, దాని మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) 22 స్థానాల్లో విజయం సాధించింది. కేరళం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో తన మొదటి శాసనసభ పక్ష సమావేశాన్ని తిరువనంతపురంలో గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వి.డి. సతీసన్, కె. సురేష్, దీప్‌దాస్ మున్షీ సహా పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులైన ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్‌లను కలిసేందుకు తిరువనంతపురం లోని తాజ్ హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి కె.సురేష్ మీడియాతో మాట్లాడారు. ఈ చర్చలు కాంగ్రెస్ హైకమాండ్ ప్రక్రియలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా, రాకపోయినా సిఎల్ పి నేతను ఎంపికే చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులను పంపుతుందని అన్నారు. ఇదే ప్రక్రియ కేరళలోనూ చేపట్టనున్నారని అన్నారు. హైకమాండ్ ఇద్దరు అత్యంత సీనియర్ నాయకులను, వర్కింగ్ కమిటీ సభ్యులను పరిశీలకులుగా నియమించిందని అ న్నారు. గతంలో కేరళ బాధ్యతలు చేపట్టిన, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉన్న సీనియర్ నేత ముకుల్ వాస్నిక్, ప్రస్తుతం ఏఐసీసీ కోశాధికారిగా ఉన్న అజయ్ మాకెన్లను పరిశీలకులుగా నియమించిందని అన్నారు. వారు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నారని అన్నారు. చర్చల అనంతరం హైకమాండ్‌కు ఒక నివేదికను పంపనున్నాని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా, హైకమాండ్ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత, ముఖ్యమంత్రి అభ్యర్థిపై తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

# స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్





**నంద్యాల బ్యూరో, మే, 07 (రిపబ్లిక్ న్యూస్):**

స్వాతంత్ర్యపోరాట సమయంలో స్వాతంత్ర్య సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుభాకర్, ఇంచార్జి సిపిఓ ఓబులేసు, హౌసింగ్ పిడి శ్రీహరి గోపాల్, మెప్మా పిడి వెంకట దాసు, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి, మత్స్య శాఖ అధికారి హీరా నాయక్, డిఎల్డిఓ శివారెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అధికారి లక్ష్మి నాయక్, జిల్లా పర్యాటక అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ బ్రిటిషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటిషర్ల పై పలు దఫాలుగా దాడి చేశారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందిపడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికులు బంధించారు. అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్ర్యం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.

# జీజీహెచ్‌లో డైట్ విభాగంపై ఆకస్మిక తనిఖీ

## రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆదేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 7)**





కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని డైట్ విభాగం (వంటశాల)ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ఆయన స్వయంగా పర్యవేక్షణ నిర్వహించారు.

వంటశాలలో ఆహారం తయారీ విధానం, వంటశాల పరిసరాల శుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించిన సూపరింటెండెంట్, ఆహార నాణ్యతను అంచనా వేసేందుకు స్వయంగా వండిన పదార్థాలను రుచి చూశారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగుల సహాయకులతో మాట్లాడి, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందుతుందా, నాణ్యత ఎలా ఉందని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోగుల ఆరోగ్య పరిరక్షణలో నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న డా. వెంకటేశ్వర్లు, డైట్ విభాగం సిబ్బంది ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటిస్తూ నిబంధనల మేరకు సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్.ఎం.ఓ డాక్టర్ వెంకట రమణ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.ం

# అన్న క్యాంటీన్ నిర్వాహకులపై కమిషనర్ ఆగ్రహం

## టోకెన్ కౌంటర్ వద్ద నిర్వాహకుడు లేకపోవడంపై అసహనం.. సూపర్వైజర్ తొలగింపునకు ఆదేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 7)**

నగరంలోని వై. జంక్షన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ నిర్వహణ తీరుపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, టోకెన్ల కౌంటర్ వద్ద నిర్వాహకుడు అందుబాటులో లేకపోవడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో తనిఖీ చేసిన సమయంలో కూడా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ మార్పు రాకపోవడంపై కమిషనర్ తీవ్రంగా స్పందించారు. వెంటనే అన్న క్యాంటీన్ల సిటీ సూపర్వైజర్‌కు ఫోన్ చేసి, సంబంధిత నిర్వాహకుడిని మార్చాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు భోజనానికి వస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. టోకెన్ల పంపిణీ, భోజన వడ్డనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.



# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

## ఏఎంసీ, ఎమర్జెన్సీ విభాగాల్లో వైద్య సేవలపై సూపరింటెండెంట్ సమీక్ష



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 7)**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఏఎంసీ మరియు ఎమర్జెన్సీ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.

విధుల్లో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, రోగుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

అలాగే వార్డుల్లో వినియోగంలో ఉన్న వైద్య పరికరాల పనితీరును పరిశీలించిన ఆయన, ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ తనిఖీలో అడ్మినిస్ట్రేషన్ అధికారులు డాక్టర్ శివ బాల, డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్ తో పాటు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ

## లీకేజీల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి : కమిషనర్ చల్లా ఓబులేసు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 7)**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆయన అశోక్ నగర్ పంప్ హౌస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి తాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఇటీవల 600 ఎంఎం పైప్‌లైన్‌కు మరమ్మత్తులు అవసరమైన సమయంలో కేవలం ఐదు గంటల్లోనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన అధికారులను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా నీటి నాణ్యతను కూడా పరిశీలించారు. జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ నగరంలో నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ లీకేజీలను వెంటనే గుర్తించి అరికట్టాలని ఆదేశించారు. అలాగే స్కాడా వ్యవస్థ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

అంతకుముందు 7వ శానిటేషన్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ ప్రాంతంలో మస్టర్‌ను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

## అధికారులకు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 7)**

నూరుల్ ఖమర్ అధికారులను తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు కర్నూలు కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు అవసరమైన డేటాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమలు, ఏపీఐఐసి, ఉపాధి, ఆర్ అండ్ బీ, టూరిజం శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తిరుపతిలో ఇప్పటికే ఎకనామిక్ రీజియన్ ప్రారంభమైన నేపథ్యంలో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన సమాచారం సేకరించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, సీపీఓ భారతి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఉపాధి కల్పన అధికారి దీప్తి, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- భార్యను హత్య చేసి బావిలో పడేసిన భర్త
- మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు సహోదరులు
- ముగ్గురు నిందితులు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**బనగానపల్లె మే 07 రిపబ్లిక్ న్యూస్**



బనగానపల్లె మండలంబీరవోలు గ్రామంలో సంచలనం సృష్టించిన మహిళ మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. భార్య ఆదిలక్ష్మిని హత్య చేసి మృతదేహాన్ని బావిలో పడేసిన భర్త వెంకటస్వామితో పాటు, మృతదేహాన్ని పూడ్చిపెట్టడంలో సహకరించిన అతని సోదరులు వెంకటరమణ, శ్రీనివాసులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని రూరల్ సీఐ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. బీరవోలు గ్రామానికి చెందిన వెంకటస్వామి తన భార్య ఆదిలక్ష్మి తరచూ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతోందనే అనుమానంతో ఆమెను ద్విచక్ర వాహనంపై ఊరికి వెళ్దాం అంటూ తీసుకెళ్లాడు. అనంతరం బీరవోలు జీఎన్ఎస్ఎస్ కాలువ సమీపంలో ఆమెపై దాడి చేసి దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. హత్య అనంతరం మృతదేహానికి రాళ్లు కట్టి సమీపంలోని బావిలో పడేశాడు. అయితే రెండు రోజుల తర్వాత బావి వద్దకు వెళ్లి చూడగా మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. దీంతో తన సోదరులు వెంకటరమణ, శ్రీనివాసుల సహాయంతో శవాన్ని బయటకు తీసి, సమీపంలోని కాలువ ప్రాంతంలో ఎవరికీ అనుమానం రాకుండా భూమిలో పూడ్చిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నెల 2వ తేదీన ఆదిలక్ష్మి కనిపించడం లేదని ఆమె తల్లి రాజోలి సుబ్బలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భార్యపై అనుమానంతో వెంకటస్వామి హత్య చేసినట్లు బయటపడింది. పోలీసులు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టగా, పోలీసులకు చిక్కిపోతామనే భయంతో వెంకటస్వామి, వెంకటరమణ, శ్రీనివాసులు ముగ్గురు పోలీసులకు లొంగిపోయారు. హత్యకు ఉపయోగించిన మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో ముగ్గురినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్ఐ భూపాలుడు హెడ్ కానిస్టేబుల్ గంగన్న మరియు పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు, రాజశేఖర్ మదన గోపాల్, చెన్నయ్య లు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com